ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone Editorial—72127
Office—Three Lines—72126

Regd. H 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 13 సంచిక 325 • సికిందరాబాద్ 19—9—1973 బుధవారం • 4 పేజీలు : 14 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1973 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 చెం మీ నిండు 2 చెం మీ 18 4-00
సెంట్రాక్టు 250 చెం మీ 12 నెలలకు 3-00
కంపెనీ టెండర్లు, కోట్ నోటీసులు 5-00
కంపెనీ అర్థవార్షికపత్రాలు సెం మీ కు 4-00
స్టాండర్డ్, క్యాబినెట్ కు 30/-
కంట్రాక్టు 120 స్టాండర్డ్ 12 నెలలు కు 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-20	5-00	5-10
మూడు నెలలకు	12-65	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-25	60-00	68-40

వివరాలకు - సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రభూమి సికిందరాబాద్ (ఆం ప్ర)

కేంద్రం సూచించే పరిష్కారాన్ని ఆంధ్రనాయకులు ఆమోదించే అవకాశం

ఉద్యోగాలకు నివాసార్హత విషయంలో రాజ్యాంగ సవరణకు సంకల్పం

[ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి]
న్యూఢిల్లీ సెప్టెంబర్ 18

రాష్ట్ర సమస్య విషయంలో ప్రతిష్టంభన తొలగించడానికిగాను కేంద్రం సూచించిన ప్రతిపాదనపట్ల ఆంధ్ర నాయకులు వి ముఖంగా లేరని తెలుస్తున్నది

ముల్కీ నిబంధనలో పేర్కొన్న ఉద్యోగ తరగతులకు రాజ్యాంగ రీత్యా సర్వదేశీయ హక్కులకుల్పించేటట్టు రాజ్యాంగంలోని 371 ఎ నిబంధనని సవరించడమన్నది కేంద్రంరూపొందించిన పరిష్కార పథకం లో ఒక ముఖ్యాంశం, ఉద్యోగం కోసం పరితపిస్తున్న అభ్యర్థుల నివాస యోగ్యతలను బట్టి ఈ హక్కులకిస్తుంది

రాష్ట్రం అంతటికీ కలిపి ఒక పానింగ్ బోర్డు ఉండేటట్టు మొదలయిన మూడు ప్రాంతాల అభివృద్ధికి కృషిచేసే లక్ష్యంతో ఈ బోర్డుకు మూడు ఉపసంఘాలు ఉండేటట్టు కూడా పరిష్కార పథకంలో అవకాశం కల్పించారు

పరిష్కార పథకానికి కట్టుబడిన అన్ని అంశాలను ఆంధ్రనాయకులు పరిశీలిస్తున్నారనీ రేపు అధిష్ఠాన వర్గంతో సమావేశమైనప్పుడు తాంతమంగా తమ అభిప్రాయాన్ని తెలియజేసారనీ అనుకొంటున్నారు

ప్రస్తుతం తెలంగాణా ప్రాంతీయ సంఘ అధినేతలు ఉన్న నిధులను అంటవగరాలు మినహా మిగతావానికుపయోగించి ప్రాంతం అభివృద్ధికి వినియోగించాలని తెలంగాణా నాయకులు కొందరు సూచించినట్టు తెలుస్తున్నది

కేంద్ర అధినేతలో ఉండి వ్యవహరించే ఉట్టు ఒక కొత్త విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని పరిష్కార పథకంలో పేర్కొన్నారు. ఉభయ ప్రాంతాలు కలసి ఈ విశ్వవిద్యాలయం బాధ్యత వహిస్తాయి

తెలంగాణా ప్రజాసమితి మాజీ సభ్యులు కొందరుకూడా ఈ పథకానికి సుముఖంగా ఉన్నట్టు అనుకొంటున్నారు

రెండువారాలలో రాష్ట్రీ సమస్యకు పరిష్కారం: ఇస్మాయిల్ ఆశాభావం

కేంద్ర నాయకులతో చర్చలుకై ఢిల్లీకి పయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 ఎ ఎన్ ఎస్

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ మాజీఅధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ నేడు ట్రయిన్‌లో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం పరిష్కారానికై కేంద్ర నాయకులు జరుపుతున్న చర్చలలో పాల్గొనవలసినదిగా ప్రధాని సదుద్దేశం పత్రిక అభ్యర్థనాన్ని పురస్కరించుకొని ఇస్మాయిల్ ఢిల్లీ వెళ్ళారు

ఉభయ ప్రాంతాలకు అంగీకారయోగ్యమైన రాజకీయ పరిష్కారం త్వరలో రూపొందించాలని విలేకరులతో ఆయన అన్నారు

రాష్ట్రపతిపాలన అమలులో ఉండగానే పరిష్కారం ప్రకటించాలని ఆయన అన్నారు మూడునెలల కాలంలో పని పూర్తిచేస్తామని ఏర్పాటు చేయబడ్డవని ఆయన అన్నారు పక్షపాతం రోజులలో పరిష్కారం తుదిరూపుగంటుని ఆయన ఆశాభావం ప్రకటించారు

ప్రైవేట్ కాలేజీల అధ్యాపకేతర సిబ్బంది ఢిల్లీ నిరాహారదీక్ష

హైదరాబాదు సెప్టెంబర్ 18

ప్రైవేట్ కాలేజీల అధ్యాపకేతర సిబ్బంది ఢిల్లీ నిరాహారదీక్ష ఉద్యమం నేటికి తొమ్మిదవ రోజుగా సాగుతున్నది

కలెక్టరు కోర్టులో హాజరు కావాలన్న ఉత్తర్వుపై అపీలుకు యోచన

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్ సెప్టెంబర్ 18

నిజామాబాద్ జిల్లా కలెక్టరు జిల్లామేజిస్ట్రేటు శ్రీ ఎన్ ఎస్ అచంట కోర్టులో హాజరుకావాలని కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టుకు అపీలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది శ్రీఅచంట అభ్యర్థనను పురస్కరించుకొని ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది

తాను స్వయంగా హాజరు కావలసరం లేకుండా మినహాయింపులని అభ్యర్థిస్తూ శ్రీ అచంట పెట్టుకున్న దరఖాస్తును కింది కోర్టు తోసిపుచ్చినది

ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక ఆంధ్ర ఉద్యోగ సంఘాల ప్రదర్శన సందర్భంలో ప్రదర్శకులలో ఒకరయిన మహిళను అవమాన పర్చినారని ఆరోపిస్తూ శ్రీ అచంటపై కింది కోర్టులో కేసుపెటారు

కేసు విచారణ ఈనెల 24వ తేదీకి వాయిదా పడింది

"ఇంజనీరింగ్ విద్య మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండాలి"

ఎం. వి రాజగోపాల్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ సెప్టెంబర్ 18

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ డిగ్రీని సద్వినియోగపరచుకొనేలా అవకాశాలు కల్పించాలని బోధనా పద్ధతులు అన్ని అంశాలపై రెండు రోజుల గోష్ఠి పాల్గొన్నవారికి కేంద్ర ప్రభుత్వ విజ్ఞానశాస్త్ర సాంకేతికశాఖ కార్యదర్శి డాక్టర్ ఎ రామచంద్రన్ అన్నారు

ఇంజనీరింగ్ విద్యగమ్యాలను సవ్యంగా నిర్వర్తించేందుకు పక్షంలో విద్యార్థులు బోధకులు ఇతరులు కూడా అధికారంలోనే ఉండిపోతారని ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లయిడ్‌మాన్‌పవర్ రిసెర్చ్ డెరక్టరు డాక్టర్ ఎల్ ఎస్ చంద్రశేఖర్ ఈ గోష్ఠిలో పాల్గొనగా అన్నారు గత మూడు దశాబ్దాలలోను ఇంజనీరింగ్ విద్య ఎదుగుదలేకుండా ఉండిపోయినదని ఆయన అన్నారు

ఇంజనీరింగ్ విద్య దేశంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండాలనిరాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాల్ అన్నారు ఇందుకోసం లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించాలని ఆయన అన్నారు

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది

పి. ఎల్. 480 నిధుల వినియోగంపై ఒప్పందం కుదరిన సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 18 పి టి ఐ

పి ఎల్ 480 నిధుల వినియోగంపై భారతదేశం అమెరికా మధ్య సమగ్రమైన ముసాయిదా ఒప్పందం ఇంకను సిద్ధంగా ఉన్నది

ఈ ఒప్పందానికి అనుబంధంగా అనేక ఒప్పందాలు ఉన్నాయని సుమారు 4600 కోట్ల రూపాయల మేరగల పి ఎల్ 480 నిధులను వివిధ రంగాలలో వినియోగించాలనే విషయాలు ఇందులో ఉన్నాయని తెలిసింది

ఈ ముసాయిదా ఒప్పందంపై భారతదేశంలోని అమెరికా రాయబారి మోయినిహాన్ తమ ప్రభుత్వంతో తిరిగి చర్చలు జరిపినట్టు భావిస్తున్నారు. మోయినిహాన్ అమెరికాలోని భారత రాయబారి శ్రీ టి ఎన్ కౌల్‌తో కూడా చర్చలు జరిపారు

ప్రస్తుత అంతరాలబట్టి ఉభయపక్షాల మధ్య ఒకటి రెండు సమావేశాలు జరిగిన అనంతరం ఉభయ దేశాల ప్రతినిధులు న్యూఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు చేయవచ్చునని తెలిసింది

ఈ ఒప్పందాన్ని అమెరికా పార్లమెంటు ఆమోదించిన అనంతరం మాత్రమే అది అమలులోకి వస్తుంది అమెరికా పార్లమెంటు ఈ ఒప్పందం తనకు అందిన నెలరోజులలోగా అభ్యంతరాలను తెలియజేయవలసి ఉంటుంది

ఏ అడ్డంకులు లేకుంటే ఇది వచ్చే ఫిబ్రవరి నుండి అమలులోకి వస్తుంది

హైదరాబాద్ విమోచన ఉద్యమ రజతోత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (పి టి ఐ)

హైదరాబాద్ విమోచనోద్యమ వీరుల స్మారక సమితి ఆధ్వర్యంలో నిన్న ఇక్కడ హైదరాబాద్ విమోచన రజతోత్సవం జరిగింది

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించి జైలుశిక్ష అనుభవించిన భారతీయ కాంతిదళ్ నాయకుడు శ్రీ వసంతరావ్ ఓక్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

హైదరాబాద్ విమోచనోద్యమంలో పాల్గొని పోరాటం సాగించిన ప్రముఖ స్వాతంత్ర్యయోధులను ఈ ఉత్సవంలో సన్మానించారు

పోలిస్టు నాయకుడు శ్రీ శేఖర్ సింగ్ లవ్యకరీ నగరకాం గెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి రామదేవ్ తెలంగాణా వ్యవహారాల అధికారి శ్రీ బి సత్యనారాయణ రెడ్డి సభలో ప్రసంగించారు

బియ్యంటోకు వ్యాపారం చేపట్టరాదనే నిర్ణయంపై రాజేశ్వరరావు విమర్శ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 పి టి ఐ)

బియ్యం వ్యాపారం చేపట్టరాదని కాంగ్రెస్ నిర్ణయించడం శూన్యమనీ తమ నిర్వాదారుల లూటీకి లొంగిపోవడమేనని మిత వాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండ రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు

ఈ విషయంలో తన విధానాన్ని విడనాడలేదని ప్రధాని సదితరులు ప్రకటించడమే బూటకమనీ శూన్య మరేమీ కాదన్నారు

ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలు ధాన్యం బోకు వ్యాపారం చేపట్టడాన్ని వ్యతిరేకించాయనీ కేంద్రమే ఉండుకు వ్యతిరేకంగా ఉన్నదని స్పష్టమవుతుందని ఆయన అన్నారు

ఈ వ్యవహారంలో [illegible] దోపిడి [illegible]

చౌక డిపోల ద్వారా సరఫరాల మెరుగుదల ఆవశ్యకత

రాష్ట్రపతికి వాణిజ్య పరిశ్రమల మండలి మెమొరాండం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 పి టి ఐ)

ధరల పెరుగుదల దృష్ట్యా చౌక డిపోల ద్వారా ఆహార వస్తువుల సరఫరాను మెరుగుపరచవలసిన అవశ్యకత గురించి వివరిస్తూ రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలి ప్రతినిధివర్గం శ్రీ పి వి నీలకంఠస్వామి నాయకత్వాన ఒక మెమొరాండాన్ని నేడు రాష్ట్రపతి శ్రీ వి వి గిరికి సమర్పించారు ఇందు కోసం కొన్ని ప్రతిపాదనలను కూడా ఇందులో సూచించారు

ఆహార వస్తువులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చౌక డిపోల ద్వారాను, ప్రైవేటు వర్తకుల షాపుల ద్వారాను పంపిణీ అవుతున్నాయని దీనివలన ఒక సమగ్రమైన వ్యవస్థగా పరిశీలించాలని అందులో సూచించారు

లివీవల్ నిల్వలు అధికారాంశప్రభుత్వ సంస్థల చేతుల్లోకి వెళుతున్నదని ఐక్యవర్గాలకు సరఫరాలు ఎరిగా అందేలా చూసే విధానం ఈ నిల్వలను ఏవిధంగా వినియోగించేస్తారో జాగ్రత్తగా పరిశీలించాలని అందులో సూచించారు

వరంగల్‌లో మంచినీటి కొరత నివారణకై రాష్ట్రపతికి విజ్ఞప్తి

హైదరాబాదు సెప్టెంబర్ 18

వరంగల్ పట్టణంలో మంచినీటి కొరతను పరిష్కరించడానికి తక్షణం తోడ్పడాలని వరంగల్ పట్టణ పౌరులు నేడు రాష్ట్రపతి శ్రీ వి వి గిరికి విజ్ఞప్తి చేసింది

పౌర సంఘ ప్రతినిధివర్గం ఒకటి నిన్న రాష్ట్రపతిని కలసి ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది

దిగువ మానేరు పాలకునుబదవ పథకంలో దేర్పి 16 కోట్ల రూపాయలను కేటాయించాలని కూడా విజ్ఞప్తి చేసారు

30మందితో కూడిన ఈ ప్రతినిధివర్గంలో మాజీ మంత్రి శ్రీ హయగ్రీవాచారితోసహా పలువురు శాసన సభ్యులు ఉన్నారు

విదేశీ వస్త్రాలు రేడియోల పట్టివేత

లోనావాలా సెప్టెంబర్ 18

దొంగరవాణా చేసున్న ఏడున్నర లక్షం విలువగల విదేశీ వస్త్రాలు కాలు రేడియోలను కస్టమ్స్ అధికారులు నేడు పట్టుకున్నారు

రైల్వే వ్యాగన్ల లూటీకి యత్నించిన ఒకనిపై రాళ్ళదాడిలో ఒకని మృతి

బెంగుళూరు సెప్టెంబర్ 18 పి టి ఐ)

ఇక్కడికి 300 కిలోమీటర్ల దూరంలోని రాణీ బెన్నూరు పట్టణంవద్ద రైల్వే వ్యాగన్లలోని ఆహార ధాన్యాలను దోచుకోడానికి ప్రయత్నించిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించగా మరో నలుగురు గాయపడ్డారు

దాడిచేసిన గుంపు రెండు వేల మందివరకు ఉంటారు రైల్వేషెడ్‌లో ఉన్న వ్యాగన్లపై ఈ దాడి జరిగింది ఒక వ్యాగనుకు గుంపు నిప్పు పెట్టారని పది వేల రూపాయలమేరదెబ్బ తిన్నాయని ఎందుకూ పనికిరాకుండా మాడిపోయాయని పోలీసు వర్గాలద్వారా తెలుస్తున్నది

రాణీబెన్నూరు పట్టణంలోని ఆహార ఆవరణలోనికి ప్రవేశించడానికి కూడా ప్రయత్నించారు

జనం రాళ్ళు రువ్వగా పదిమంది పోలీసులు గాయపడ్డారు.

20 మందిని పోలీసులు ఈ సందర్భంలో నిర్బంధించారు

ఎ ఎం మిదలోజులు ప్రకటించిన మైసూరు రాష్ట్రంలో ప్రారంభమైన ఆహారకొరతలు రెండు రోజుల కిందటే తగ్గి పరిస్థితి వెలకొనడం ప్రారంభమైనది నేటి సంఘటనతో తిరిగి ప్రశాంతికి భంగం కలిగింది

పాట్నాలో అధికధరల వ్యతిరేక ఆందోళన

పాట్నా సెప్టెంబర్ 18 (పి టి ఐ)

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఇంటిని వేలాదిమంది "ఘెరావ్" జేసిన 2 వేల మంది మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలలో పదిమంది పోలీసులు అరెస్టు చేసారు

ముఖ్యమంత్రి ఇప్పుడు పాట్నాలోలేరు ధరలు తగ్గించాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, విద్యాసదుపాయాలను సరసమైన ధరలకు సరఫరా చేయాలని కార్యకర్తలు కోరారు

సరదాగా రైలుపైకి తుపాకి ప్రేల్చినవ్యక్తి కోసం గాలింపు

భోపాల్ సెప్టెంబర్ 18 పిటిఐ)

బిలాస్‌పూర్-ఇటార్సీ ఎక్స్‌ప్రెస్ రైలు అదివారంనాడు జబల్‌పూర్-ఇటార్సీ సెక్షన్‌లో వెడుతుండగా అజ్ఞాత వ్యక్తి ఒకరు రైలుపైకి తుపాకి పేల్చాడు గుండు తగిలి బోగీ కిటికీ అద్దాలయిందు [illegible]

పాకిస్తానీలు, బెంగాలీల పరస్పర మార్పిడి నేడు ప్రారంభం

28, 29 తేదీలలో వాఘా సరిహద్దు చౌకీవద్ద యుద్ధ ఖైదీలు కొందరి అప్పగింత

న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 (పి టి ఐ)

పాకిస్తాన్‌లో చిక్కుపడిన బెంగాలీలు బంగ్లాదేశ్‌లో ఉన్న పాకిస్తానీయులూ ఇటీవలి ఢిల్లీ ఒప్పందం ప్రకారం స్వదేశాలకు తరలివెళ్ళే కార్యక్రమం రేపు ప్రారంభమవుతుంది.

ధాకా ఇస్లామాబాద్ ఢిల్లీ నగరాలలో నేడీవిషయాన్ని అధికారికంగా ప్రకటించారు

రేపటినుండి ఈ నెల 30వ తేదీలోగా బంగ్లాదేశ్‌లోని 2600 మంది పాకిస్తానీయులను పాకిస్తాన్‌లోని 2000 మంది బెంగాలీలనూ బదలాయించాలని నిర్ణయించారు 1680 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను ఇతర నిర్బంధితులనూ వాఘా సరిహద్దు చౌకీవద్ద అప్పగిస్తారు

మనదేశంలో ఉన్న పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు సివిలియన్లను పాకిస్తాన్‌లోఉన్న బెంగాలీలు బంగ్లాదేశ్‌లోఉన్న పాకిస్తానీయుల బీహారీ ముస్లిం లను రెండు దశలలో ఒప్పందం కింద తొలిదశలో 25వేల మంది బెంగాలీలను బంగ్లాదేశ్‌కు 2100 మంది పాకిస్తానీ జాతీయులను బంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్‌కు సంప్రదాయరీతి తరలిస్తారని కూడా తెలిపారు.

మూడుదేశాల ప్రభుత్వ మార్పిడి పథకం ఎటువంటి సాగదానికి నౌకా ఏర్పాటు సిద్ధమయ్యేలాగా ఐక్యరాజ్యసమితికి చెందిన రెండు విమానాలు బంగ్లా జాతీయులను వీహారీ ముస్లిం లను స్వదేశాలకు తరలించే కార్యక్రమం నిర్వహిస్తాయి

ఈ విమానాలు భారత గగనసీమద్వారా ప్రయాణం చేసాయి

బెంగాలీలు బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీల మార్పిడి ప్రథమదశ ఈనెల 30వ పూర్తవుతుంది

మన దేశంలోని పాకిస్తాన్ యుద్ధఖైదీలు సివిలియన్ ప్రజల బృందాన్ని ఈనెల28వ తేదీలో బదలాయిస్తే పాకిస్తాన్ అధికారులకు అప్పగిస్తారు వీరంతా రైళ్ళద్వారా వాఘాకు తీసుకుపోతారు

పాకిస్తాన్‌నుండి బంగ్లాదేశ్‌కు పంపే బెంగాలీల మొదటి బృందం రేపు అప్పుడు విమానంద్వారా ఇక్కడకు చేరుతుంటుంది ఇందులో 125 మంది ఉంటారు

ప్రథమదశలో మార్పిడి చేయబడుతున్న బాగా పశ్చిమలో తేడా ఉండటానికి కారణం మేమిటని విలేకరులు ప్రశ్నించగా మార్పిడి అనేది మనిషికి మనిషి అనే ప్రాతిపదికన జరగ ధరేదని అది కొన్ని అంచనాల ప్రకారం జరుగుతున్నదని అధికార ప్రతినిధి చెప్పారు.

ఆగ్నా రాజీనామా వార్త ఖండన

వాషింగ్టన్ సెప్టెంబర్ 18 ఎ ఎన్ పి

అమెరికా ఉపాధ్యక్ష పదవికి స్పిరో టి అగ్నూ వారం రోజులలో రాజీనామా చేసారన్న వార్తను ఆయన కార్యదర్శి కొట్టివేస్తూ అగ్నూకు అటువంటి ఉద్దేశమేమీ లేదని అన్నారు

మార్క్సిస్టు, సోషలిస్టు నాయకుల చర్చలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 పి టి ఐ)

అధికార పక్షానికి ప్రత్యామ్నాయ పార్టీని ఏర్పాటుచేసే అవకాశాలను గురించి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి సోషలిస్టు పార్టీకి మధ్య చర్చలు జరిగాయి

చర్చలు ఇంకా పూర్తి కాలేదు

శ్రీ జ్యోతిర్మయ్ బసు శ్రీ పి సుందరయ్య రామానందతివారి మధుదండావతే నంబూదిరిపాడ్ జస్టిస్ పున్నయ్య మొదలైన నాయకులు చర్చలలో పాల్గొన్నారు

కొత్తపారిపల్లి సర్పంచ్ హత్య

హైదరాబాదు సెప్టెంబర్ 18 పిటిఐ)

చిత్తూరుజిల్లా కొత్తపారిపల్లి గ్రామం సర్పంచ్ శ్రీ కె తిమ్మారెడ్డి అతని కుమారుడు నాగిరెడ్డిని మరి ఇద్దరిని పల్లె వర్గానికి చెందిన 30 మంది కలసి హత్య చేసారు

గత సోమవారం జరిగిన ఈ హత్యలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

బంగ్లాదేశ్ నుండి నేపాల్ చేర్చిన బీహారీలను పాకిస్తాన్ పంపేఏర్పాట్లు

కాట్మండు సెప్టెంబర్ 18 యు పి ఐ

బంగ్లాదేశ్‌నుండి నేపాల్‌లో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ జాతీయులను బాల్యుండు నుండి రావల్పిండికి చేర్చేందుకు పాకిస్తాన్ నుండి బెంగాలీ జాతీయులను బంగ్లాదేశ్‌కు చేర్చేందుకు నేపాల్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు అనుమతి లభించింది ఐక్యరాజ్య సమితి అధికారులు ఈ ఏర్పాట్లు చేసారు

ఉషా కార్మికుల సమ్మె విరమణ

హైదరాబాద్ సెప్టెంబరి 18 (పి టి ఐ)

హైదరాబాద్ ఉషా వర్కర్స్ యూనియన్‌కు మేనేజ్‌మెంట్‌కు మధ్య ఒప్పందం కుదరడంతో గత 12 రోజులుగా కార్మికులు జరుపుతున్న సమ్మె విరమించారు

కాశ్మీర్ విద్యామంత్రి రాజీనామా ఆమోదం

శ్రీనగర్ సెప్టెంబరి 18 (పిటిఐ)

కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ ఎ జి లోనే రాజీనామాను గవర్నర్ శ్రీ ఎల్ కె ఝా ఆమోదించారు

అమెరికాతో సంబంధాలు క్రమంగా మెరుగుదల

విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబరు 18 (పి టి ఐ)

భారత-అమెరికాల మధ్య సంబంధాలు క్రమంగా మెరుగవుతున్నాయనీ తిరిగి మామూలు స్థాయిలో సంబంధాలు నెలకొనాలని రెండు దేశాలు భావిస్తున్నాయనీ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాలలో పాల్గొనే భారత ప్రతినిధివర్గ నాయకుడుగా న్యూయార్కుకు విమానంలో బయల్దేరిన్నప్పుడు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో పేర్కొన్నారు

1971లో ఈ రెండు దేశాలమధ్య ఏర్పడిన అనుమానాలవల్ల భవిష్యత్తులో సంబంధాలు చెడిపోకుండా కాపాడుకోవడానికి తొలుత ఈ అనుమానాలను తొలగించుకోవాలని ఈ రెండు దేశాలు భావిస్తున్నాయని ఆయన అన్నారు

మసుకో నిక్సన్ స్వాగతం [illegible] ప్రధాని శ్రీ [illegible] అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడు వైట్‌హౌస్‌లో స్వాగతమిస్తూ పాకిస్తాన్ ప్రాంతం త్యం పాదేశిక సమగ్రతను సంరక్షించడం అమెరికా విదేశాంగ విధానం తాలూకు కీలకాంశాలలో ఒకటని అన్నారు

విశ్వవిద్యాలయంలో గెజెటెడ్ అధికారులకు హెచ్చు కరువుభత్యం

హైదరాబాద్ సెప్టెంబర్ 18

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులతో సమాన గెజెటెడ్ అధికారులకు దక్కిన కరువుభత్యాన్ని ఢిల్లీ చదవడానికి సి డబ్లిడ్ అనుగుణంగా గెజెటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి ప్రకటించారు.

బ్లాక్ మార్కెటీర్లపై కఠినచర్య గైకొనాలని పౌరసరఫరా సిబ్బందికి రాష్ట్రపతి సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ సెప్టెంబర్ 18

ఆహార ధాన్యాలను అక్రమంగా నిలువ చేసేవారు బ్లాక్ మార్కెటీర్లు సమాజానికి శత్రువులు కాబట్టి వారిపై అత్యంత కఠినమైన చర్య తీసుకోవాలని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి సూచించారు

పౌర సరఫరా శాఖకు చెందిన రికింగ్ ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బందికి ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు ఆహారధాన్యాల పంపిణీపై అజమాయిషీ వహించడం చాలా గురుతరమైన బాధ్యతని అవినీతి లంచగొండితనం గురించిన అపకీర్తి కూడా ఈ విభాగానికి కలదని తద్వారా సమాజంపట్ల తమకు గల బాధ్యతను అధికారులు గుర్తించి తదనుగుణంగా వ్యవహరించవలసి ఉందని ఆయన అన్నారు

గవర్నర్ సలహాదారు శ్రీ వి కె రావు పౌరసరఫరాశాఖ కమిషనర్ శ్రీ ఇ వి రామిరెడ్డి డైరెక్టర్ శ్రీ ఎం ఎస్ రాజాధిపతి కమిషనింగ్ అధికారి శ్రీ గోవిందరాజన్ చూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బ్లాక్‌మార్కెటీర్లను అక్రమ నిల్వదారులను పట్టుకోవడంలో రికింగ్ ఇన్‌స్పెక్టర్లు తోడ్పడడానికి ఒకసీలో పౌర కమిటీలను నియమించాలని ఆయన సూచించారు అత్యంత స్వల్పవ్యవధిలో 83 వేల లోన్ రిసీవ్ కార్డులను పంపిణీచేసినందుకు పౌరసరఫరాల సిబ్బందిని ఆయన అభినందించారు

బోగస్ కార్డులన్నిటినీ సత్వరం ప్రభుత్వానికి అప్పగించనిపక్షంలో పేజల దరికి తిరిగి కోత కార్డులు జారీచేయవలసి వస్తుందని అయన అన్నారు

రాష్ట్రపతి ఈనెలాఖరులో ఢిల్లీకి తిరిగి వెళ్ళేలోగా నగర లోగల బోగస్ కార్డులన్నిటినీ పంపిణీ చేసుకొని చూపుతామని రాష్ట్రపతికి పౌరసరఫరాశాఖ సిబ్బంది, రికింగ్ ఇన్‌స్పెక్టరు తమసమావేశంలో హామీ ఇచ్చారు

గవర్నర్ సలహాదారు శ్రీ వి కె రావు పౌరసరఫరాశాఖ కమిషనర్ శ్రీ ఇ వి రామిరెడ్డి డైరెక్టర్ శ్రీ ఎం ఎస్ రాజాధిపతి కమిషనింగ్ అధికారి శ్రీ గోవిందరాజన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాబోవు పండుగలకు కొత్తరకాలు
ఇప్పుడే వచ్చాయి
మిల్స్ రిటేల్ షో రూమ్
దీకొండ టెక్స్‌టైల్స్
బృందావన్ బిల్డింగ్ స్టేషన్ రోడ్
హైదరాబాద్ ఫోన్ 44196
జియా జీ సూటింగ్
షర్టింగ్ డెడ్ మెటీరియల్స్
అందమైన రంగులు, అపురూపమైన డిజైనులు

పంచాంగం

బుధవారం సెప్టెంబర్ 19

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు సంవత్సర భాద్రపద కృష్ణ నవమి ఉదయం గం 10-42 నిముల వరకు తదుపరి అష్టమి మృగశిర రాత్రి గం 8-47 నిముల వరకు తర్వాత ఆర్ద్రా నక్షత్రం మధ్యాహ్నం గం. 10-22 నిముల నుండి గం 11-58 నిముల వరకు

ఉదయము కొత వ్యాపారములు ప్రారంభమవుతాయి, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు గృహప్రవేశాదియందు మాట్లాడుటకూ, కీడారంగ సంబంధ విషయములకూ శుభములౌతాయి

వ్యాపారతంగాలు:- నెండి బంగారములు, స్టాకులు, షేర్లు యత్నపూర్వకముగా తుండుగు మూనెలు, మూనెగింజలు, ధర హెచ్చును ప్రతి జనప్రకార ధర తగ్గును

ఆంధ్రభూమి

బుధవారం 19 సెప్టెంబర్ 1973

వివేకానికి వీడ్కోలిస్తున్న నిర్ణయం

మన రాష్ట్రప్రభుత్వం ఒకానొక మాతుక నిర్ణయాన్ని అమలుచేయడానికి తహతహ లాడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నదిః- కుటుంబ నియంత్రణ శాఖలోని 5 వేల సిబ్బందిని ఉద్యోగాల నుండి తీసివేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసిందటః- ఏక్షణంలో నైనా ఉత్తర్వు వెలువడుతుందని వినికిడిః- ఐదూ వందే కాదు ఏకంగా ఐదు వేలమందిః- ఇంత దారుణ చర్యకు తలపడవలసిన అవసరం ఏమొచ్చిందిః వచ్చింది మరి అంటున్నారుః- బ్యూరోక్రసీ యంత్రాంగంలో సహజమలవంటి అధికారులు కొందరు 5 వేలమంది ఉద్యోగుల కుటుంబాలు కత్తిరించటానికి కుతుకు నూరుతున్నారటః- ఐదువేల కుటుంబాల బతుకుతెరువు ధ్వంసం చెయ్యడమే కాక, రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పూర్తిగా భగ్నం చెయ్యడానికి సంకల్పించారుః

ఇంతటి కసాయి, చర్యకు దిగవలసిన కారణం ఏమిటిః- తుమద్యపే కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ యంత్రాంగం కారు అన్ని రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకూ లేఖద్వారా యిలా తెలియజేశారుః- ఒక కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పద్దుకింద 1973-74 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం కేటాయించిన 54 కోట్ల 85 లక్షల రూపాయల లోనూ, వ్యయకర్తవ్యం అవసరాల మూలంగా 16 కోట్ల రూపాయలు తగ్గించవలసి వచ్చిందిః- నవరించిన అంశాల ప్రకారం, రాష్ట్రాలవారీగా పద్దుల్ని తిరిగి మదింపు చేస్తున్నాముః- ఈలోగా రాష్ట్రప్రభుత్వాలు అవసరమైన నర్దుబాట్లు చేసుకొని, కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ఖర్చులో 30 శాతం తగ్గించవిః ఆ ప్రకారం తమ నిధుల అవసరాన్ని కుదించాలి — ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి యిది యింతేః- కేటాయింపుల్ని పెంచే అవకాశం ఎంతమాత్రమూ లేదుః

అదీ సంగతి - మన రాష్ట్రప్రభుత్వం ఉత్సాహంగా ఎదిరి గంతువేసింది - "నిరుద్యోగులసంఖ్య యింతా యింతా పెరిగి వర్ధిల్లాలి జనాభా ఇంతా ఇంతా పెరగాలి" అంటూ బహుశా అధికారులందరూ పాట పాడుకుంటున్నారేమోః- ఇదు శేలమంది ఉద్యోగుల్ని నిరుద్యోగుల్ని చేసి కాయకష్టం చేసుకు వంపడమంటే పాళ్ళకంత నరదాః- వాళ్ళ ఉద్యోగాలకు చలనం రాదుకనుక, అర్భకులగతి ఏమైనా పరవాలేదుః- కేంద్రప్రభుత్వం లేఖలో రిట్రెంచిమెంట్ ప్రస్తావన లేనేలేదుః- ఉన్న మొత్తంలోనే కార్యక్రమాన్ని నర్దుబాటు చేసుకోవలసిందని ఆదేశించారుః- మన రాష్ట్రానికి యీ ఆర్థిక సంవత్సరానికి మొదట్లో మంజూరు చేసిన మొత్తం 469 కోట్ల రూపాయలు,- దాన్ని సుమారు 328 లక్షల రూపాయలకు తగ్గించారుః- నిజానికి మొదట కేటాయించిన మొత్తంలో దాదాపు సగభాగం యీపాటికి ఖర్చు జరిగిపోయి ఉండాలిః- ఐదు మాసాలు గడచిపోయాయికదా! జరిగిపోయిన ఖర్చులో 30 శాతం పొదుపు చెయ్యడం ఎలా సాధ్యంః ప్రస్తుతం మిగిలినదాంట్లో 60 శాతం పొదుపు చెయ్యాలని తర్కమాః- అందుకేనా రాష్ట్రప్రభుత్వం మొత్తం కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని కూలదోసే 5 వేలమంది అదనపు నిరుద్యోగుల్ని సంపాదించే దానికి ఉసూరుమానంగా యివ్వడానికి సంకల్పించిందిః- ఒక వంక నిరుద్యోగులకు సహాయక కార్యక్రమాలూ స్వయం ఉపాధి పథకాలూ అమలుజేస్తున్నట్లు ఆకాశమంత ఎత్తున ప్రచారం చేస్తున్న ప్రభుత్వం. మరొకవంక ఐదువేలమంది ఉద్యోగాలు పీకివేసే అమానుషదర్శకు పాల్పడుతున్నదిః

కేంద్రప్రభుత్వానికి 16 కోట్ల రూపాయలనగా ఏపాటిః- ప్రభుత్వరంగంలోని భారీపరిశ్రమ ఒకదానికి అది ఒక నెల జీతం ఖర్చుకు సైతం చాలదు - ప్రభుత్వ పరిశ్రమలు సాలీనా వందలకోట్ల రూపాయలు హాయిగా నష్టపోతూంటాయిః- కేంద్రం నిర్వహించే వ్యర్థ కార్యక్రమాలూ పథకాలూ బోలెడున్నాయి - అలాంటివాటి సరసనుంచి కొంత మొత్తాన్ని కుటుంబనియంత్రణ కార్యక్రమాలకోసం తరలించరాదా?- పోనీ రాష్ట్రప్రభుత్వం కాస్తంత ఉదారంగా వ్యవహరించి, 5 కోటి రూపాయలు మంజూరు చేయరాదా?- పొరుగురాష్ట్రం తమిళనాడులో ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమాలమీద కేంద్రం గాంటులతో నిమిత్తం లేకుండా — భారీగా ఖర్చుపెట్టి సబ్సిడీని ప్రోత్సహించి, అద్భుత ఫలితాలు సాధిస్తున్నది. కేంద్రం యిచ్చే వార్షికాన్ని మినహాయిస్తే, మన రాష్ట్రప్రభుత్వం అదనంగా ఒక్క నయాపైసా కూడా ఖర్చు చేయడం లేదు - ఇప్పటికీ మన కుటుంబనియంత్రణ శాఖ వారు ఉత్సాహంగా పనిచేసి విజయాలు సంబంధించి దేశం మొత్తం మీద మన రాష్ట్రానికి మూడవ స్థానాన్ని సాధించారు - పోనీ, ఉద్యోగుల్ని వాళ్ళ కర్మకు వదిలేద్దామనుకున్నా, దేశం కర్మసంగతేమిటిః- ఇప్పటికే దేశ జనాభా 56 కోట్లు దాటుకుందిః- సాలీనా కోటిన్నర వంతున పెరుగుతున్నదిః- అనూ - సంవత్సరానికొక "కేరళరాష్ట్రం" వచ్చి చేరుతున్నదన్నమాట — దేశదారిద్ర్యానికి సగం కారణం అదుపూవంతూ లేకుండా పెరుగుతున్న - మనతనాభా నేల ఈనినట్టుశిశువులు పుట్టుకొస్తున్నారు - జనాభా పెరుగుదలను అరికట్టడానికి నిర్విరామకృషి చెయ్యకపోతే, మనదేశ భవితవ్యం ప్రమాదంలో పడుతుందిః- ఇప్పటికే పడిందిః- చస్తూ పుట్టిన మిసిటీ, జనాభా ఉత్పత్తి జరుగుతూంటే దేశం జనభారాన్ని భరించలేక కుప్పగా కూలిపోవడం ఖాయం - యుద్ధప్రాతిపదికమీద కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు జరగవలసిన తరుణంలో వ్యయకల్పనం పేరిట కార్యక్రమాన్ని భగ్నం చెయ్యడం ఆత్మహత్యా సదృశ్యంః- వేరే కార్యక్రమాలలో పొదుపు చేసి కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను యిప్పటికంటే తీవ్ర ధృతిలో నిర్వహించాలిః- ఆ మధ్య కేంద్ర మంత్రి ఒకాయన ఓ సూచన చేశారుః- ప్రతి సినిమా టికెట్టుమీదా 5 పైసల వన్ను వేసి అలా వచ్చే ఆదాయంతో దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో కొత్త సినిమా హాళ్ళు నిర్మించాలన్నారుః- ప్రాణ సంకటమైన జనాభా పెరుగుదల సమస్య వదిలేసి. సినిమా హాళ్ళు నిర్మించేదం శుద్ధ అవివేకంకాదా?- సినిమా టికెట్లమీద వన్ను వేసి, అలా వచ్చే ఆదాయాన్ని కుటుంబ నియంత్రణ కార్యక్రమాలమీద ఖర్చుపెడితే దేశాన్ని ఆపదనుండి రక్షించినట్లవుతుందిః రాష్ట్రప్రభుత్వం తన అసందర్భ నిర్ణయాన్ని వెంటనే విరమించాలి.

స్వేచ్ఛామండలం ప్రతిపాదన తగదని రాష్ట్రపతికిమెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 పి టి ఐ

"స్వేచ్ఛామండలం వ్యతిరేక పౌరుల కమిటి" అధ్యక్షుడు అరుగురు సభ్యులగల ఒక ప్రతినిధివర్గం నేడు రాష్ట్రపతి శ్రీ వి వి గిరిని కలుసుకుని రాష్ట్రరాజధానిని స్వేచ్ఛా మండలంచేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తు ఒక మెమొరాండం సమర్పించింది

స్వేచ్ఛామండలం ప్రతిపాదనవల్ల ప్రస్తుత ఇబ్బందులు ఖర్చు మరింత పెరిగి శాంతికి, సామరస్యానికి భంగం వాటిల్లి జీపాయని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు రామప్ప, వి రామదేవ్ తాహిర్ అలీ ఖాన్, సేదబగోపాల్, సర్దార్ మహేశ్వర్ సింగ్, అయ్యద్ విజామదీన్ ఉన్నారు

రాష్ట్ర విభజన తప్ప వేరే మార్గంలేదని ఆంధ్ర సిబ్బంది ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 18

ఆంధ్రప్రదేశ్ పరిపాలన ఉద్యోగుల సంఘం సర్వేశాఖ, ఉద్యోగుల సంఘం, నాలుగవ తరగతి సిబ్బంది రాష్ట్ర సంఘం నాయకులు విన్న, భారీ లేసిన సంయుక్త ప్రకటనలో రాష్ట్రాన్ని విభజించడమే ఆంధ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గమని స్పష్టం చేశారు

ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న రాష్ట్ర నాయకులు పర్యేసు సమస్యల గురించి కొన్ని ప్రతిపాదనలు చేసినట్టు పత్రికా వార్తల ద్వారా తెలుస్తున్నదని, ఉమ్మడి సీనియారిటీ జాబితాలను రూపొందించడంలో ఆంధ్ర సిబ్బందికి అన్యాయాలు జరిగాయనీ, అందువల్ల ఆంధ్ర ఉద్యోగులు లొంగదీయడానికి పదే పదే ప్రయత్నించడం తగదని హెచ్చరిస్తున్నామని ఆ ప్రకటనలో చెప్పారు.

కుటుంబనియంత్రణ సిబ్బందిని తగ్గించే యత్నంపట్ల నిరసన

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

కుటుంబ నియంత్రణశాఖలో పనిచేస్తున్నవారి సిబ్బందిని తగ్గించే ప్రయత్నాలపట్ల రాష్ట్ర ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు శ్రీ పి సుందరరెడ్డి నేడు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

సిబ్బందిని సమర్థించడం త్వరలో పనిచేస్తుందని గవర్నర్ సుఖదేవ్ శ్రీ కెవి పి పరిన్ ప్రకటన చేసిన కొద్దిరోజులలోనే ఇలాంటి అంతరాయం రావడం, కోతపెట్టడమనీ, ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించి ఇతర విధాలైన ఖర్చు తగ్గించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వరకట్న దురాచార నివారణపై విశ్వబ్రాహ్మణుల ఖండన

సికింద్రాబాద్ సెప్టెంబర్ 18

విశ్వబ్రాహ్మణులలో వరకట్న దురాచారం కక్షిణాది నరిగుండడాన్ని జాతీయ విశ్వబ్రాహ్మణులు తీవ్రంగా ఖండించారు.

శ్రీ దుర్భాక యాదగిరిశారి అధ్యక్షతన విరు మొన్న బుధవారం సికింద్రాబాద్‌లో సమావేశమై వరకట్న దురాచారాన్ని నిర్మూలించాలని విశ్వబ్రాహ్మణులందరికీ విజ్ఞప్తి చేశారు

విరాట్ బాలవాడి ప్రారంభోత్సవం

తెలుగుజిల్లాల విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలోని "శ్రీ విరాట్ బాలవాడి"కి శ్రీ కె పట్టాభిరామయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు పాతమల్లేపల్లిలో దీనిని ప్రారంభించారు

ఈ సందర్భంలో విశ్వబ్రాహ్మణ దేవతా దినోత్సవాన్ని కూడా జరిపారు.

లక్నో విద్యార్థులు కార్పొరేషన్ ఆఫీసుల సందర్శన

సికింద్రాబాద్ సెప్టెంబర్ 18

లక్నో యూనివర్సిటీలో మునిసిపల్ పరిపాలనలో శిక్షణ పొందుతున్న 15 మంది విద్యార్థులకు వారు నగర మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాలను సందర్శించారు

చిలీ తిరుగుబాటు వెనుక అమెరికా ప్రచ్ఛన్న హస్తం

భద్రతామండలి చర్చలో క్యూబా విమర్శ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 18 (రాయిటర్)

చిలీలో అల్వాడార్ అలెండీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి మూసనికంగా పోర్చులం ఇచ్చినట్టే అమెరికాయేనని గత రాత్రి భద్రతా మండలి సమావేశంలో క్యూబా నిశితంగా విమర్శించినది

చిలీలో అధికారాన్ని కైవసం చేసుకున్న ఫాసిస్ట్ సైనిక ప్రభుత్వం హత్యలు, చిత్రహింసలు ప్రజాస్వామ్య వర్గం నాయకుల అపహరణలకు పాల్పడుతున్నదని క్యూబా ప్రతినిధి రికార్డో అల్కాన్ చెప్పారు

కాస్ట్రో వ్యతిరేక వర్గానికి చెందిన యువకులు కొందరు క్యూబాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

చిలీ రాజధాని శాంటియాగోనగరంలోని క్యూబా రాయబారి కార్యాలయంపై దాడి చేసినవారు "నీవమైన హంతకులు, కసాయి బాస్టర్డ్" వారు సి ఐ ఎ అమెరికా రహస్య శాఖకు చెందిన వారని డాక్టర్ అల్కాన్ ఆరోపించారు

డాక్టర్ అల్కాన్ భయ భ్రాంతులు కలిగించడంలో నిపుణులనీ, అట్టి వ్యక్తి చేసే ఆరోపణలకు గురికావడమన్నది గొప్ప పదమైన విషయంగా భావిస్తున్నామని అమెరికా ప్రతినిధి జాన్ స్కాలీ చెప్పారు

చిలీ ప్రతినిధి డాక్టర్ రాఫుల్ బజాన్ సమాధానమిస్తూ క్యూబా రాయబారి కార్యాలయంపై సైనికులు దాడిచేశారన్న ఆరోపణను ఖండించారు.

చర్చలలో ఇంతవరకైన పదజాలం భద్రతామండలిలో ఇటీవలి కాలంలో విని పించలేదు అయితే గత రాత్రి చర్చలో పాల్గొన్న సోవియట్ యూనియన్, పెరూ, పనామా ప్రతినిధులు, భద్రతామండలి సభ్యత్వదేశాల ప్రతినిధులు చాలా మృదువుగా మాట్లాడారు

క్యూబా అత్యర్థనపై ఏర్పాటైన భద్రతా మండలి చర్చను రేపటికి వాయిదావేశారు. సభ్యుల మధ్య సంప్రతింపులకోసమని చర్చ మళ్ళీ రాయిదాపడడం సంభవమేనని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు

పారిశ్రామిక భద్రతా దళ శిక్షణా కేంద్రం సమావర్తనోత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (పిటిఐ)

ఇక్కడ పారిశ్రామిక భద్రతా విషయాల కేంద్రీయ శిక్షణా కేంద్రంలో రెండు వందల మందికిపైగా అభ్యర్థులు శిక్షణ పూర్తిచేసి పారిశ్రామిక భద్రతాదళంలో పూర్ణ సభ్యులుగా సమాజస్వీకారం చేశారు.

నిన్న జరిగిన సమావర్తనోత్సవంలో శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ కర్నల్ పి దబ్బా కర్టిన్ గౌరవ వందనం స్వీకరించారు

శిక్షణ పూర్తిచేసిన వారిని దేశం వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ రంగ సంస్థలకు లేదా అంతర్జాతీయ విమానాశ్రయాలకు లేదా ప్రధాన రేవులకు కేటాయిస్తారు

శంకర్‌రావు మృతిపట్ల యువకుల సంతాపం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ఎ ఎన్ ఎస్)

హైదరాబాదుకు చెందిన కొందరు యువకులు గత ఆదివారం హుసేన్‌సాగర్ వ్యాయామ శాలలో సమావేశమై ప్రఖ్యాత స్వాతంత్ర్య యోధుడు శ్రీ శంకర్‌రావు సహస్రాబ్ది అకస్మిక మరణంపట్ల సంతాపం ప్రకటించారు

ఆయన హైదరాబాద్‌లోనేకాక దేశంలో పలుచోట్ల వ్యాయామ శాలలను నిర్వహించి యువకులకు ఎంతో సేవ చేశారని సంతాప తీర్మానంలో పేర్కొన్నారు

నగరంలో నేడు

కేంద్ర రేడియో సహకారశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ ఉదయం 10-30 గంటలకు అవ్వఖుల్ ఉలూమ్ కళాశాల విద్యార్థి సంఘానికి పారితోషికం చేశారు

నారాయణగూడ వై ఎమ్ సి ఏ లో సాయంత్రం 5 గంటలకు స్టేట్ బుక్ట్రస్ట్ ఆధ్వర్యాన "మార్క్సులాలో సాంఘిక శాస్త్రాల బోధన" అన్న అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్ వి రాజగోపాల్ పారితోషికం చేస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహిస్తారు శ్రీయుతులు మామిడి హరి వెంకటరంగయ్య సి నారాయణరెడ్డి పాల్గొంటారు

హరిజనులపై అత్యాచారాలకు మూలకారణాలు

పరిశీలకసంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రానికి అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

దేశంలో హరిజనులపై పెరుగుతున్న అత్యాచారాలకు అసలు కారణాలేమిటో మూలంకనంగా పరిశీలించడానికి అనధికార ప్రమాణంలో ఉన్న తక్షణ సంఘాన్ని నియమించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హరిజన సేవకసంఘ సమావేశం తీర్మానం ఆమోదించినది.

రాష్ట్రంలో హరిజనులపై జరిగిన అత్యాచారాల దర్యాప్తునకు జుడిషియల్ కమిషన్‌ను నియమించాలనీ, హరిజనుల మానవహక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ప్రత్యేక విభాగాలను పునర్వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తి చేసినది

పార్టీమోటు సభ్యుడు శ్రీ బి ఎన్ మూర్తి, సమావేశానికి అధ్యక్షత వహించారు

వచ్చే నెల 10న నాల్గవ తరగతి సిబ్బంది ధర్నా

హైదరాబాద్, సెప్టెంబర్ 18

నాల్గవ తరగతి సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తూపుతున్న నిర్లక్ష్య వైఖరి పట్ల నిరసనగా వచ్చే నెల 10న సచివాలయం ముందు ధర్నా జరుపాలని నాల్గవ తరగతి సిబ్బంది కేంద్ర సంఘం నిర్ణయించింది

మహబూబ్‌నగర్ రచయితల సభ

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 18

మహబూబ్‌నగర్‌జిల్లా రచయితలసంఘ తృతీయ సమావేశం 'లేచద్రుహోం'లో జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి జస్టిస్ రాగ బేగం అధ్యక్షతన జరిగినది

సమావేశము సాయం తమ 5 గంటలకు శ్రీ కృష్ణమూర్తి ప్రార్థనాగీతముతో ప్రారంభంకావడినది శ్రీమతి హేమలత నవలకు గూర్చి ఉపన్యసించారు కవులు తమ కవితలను వినిపించినారు శ్రీ చౌదరి గోపాలరావు వందన సమర్పణలో సభ ముగిసినది

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

సర్వశ్రీ కె అయ్య, వకీల్‌రావు అండ్ కంపెనీ

18-9-1978

కర్ర బొమ్మలు	150-00	175-00
పత్తి	118-00	120-00
పసుపు	425-00	490-00
కందులు	140-00	150-00
ఎర్ర కందులు		
విత్తనపి	180-00	186-00
పెసలు	185-00	185-00
మినుములు	150-00	160-00
శనగలు	208-00	210-00
ఉలవలు	112-00	113-00
నల్లపు	110-00	190-00
నువ్వులు	105-00	112-00
తెల్లపు	—	—
పత్తిబొమ్మలు	80-00	90-00
మిర్చి	300-00	410-00
బెంగపండు	350-00	400-00
పిక్కలకట్ట	320-00	300-00
ఉల్లిగడ్డ	65-00	70-00
కుసుమలు	228-00	230-00
కుప్పింగలు	365-00	400-00
ఆముదాలు	233-00	245-00
తెల్ల తుంబిపప్పు	235-00	240-00
ఎర్ర తుంబిపప్పు	210-00	225-00
మినపపప్పు	225-00	230-00
పెసరపప్పు	220-00	240-00
శనగపప్పు	238-00	240-00
సిరిశనగపప్పు	200-00	205-00
ధనియాలు	150-00	200-00
ఇలాచికాయ	140-00	150-00

ఈవారంలో బీహార్ మంత్రివర్గం విస్తరణ

పాట్నా, సెప్టెంబర్ 18 పి టి ఐ)

బీహార్ మంత్రివర్గాన్ని ఈ వారంలో విస్తరించరలోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ ఢిల్లీ నుండి తిరిగిరాగానే పత్రకర్తలకు తెల్పారు మంత్రి శ్రీ లలిత్ నారాయణ్‌మిశ్రా కూడా వెంట వచ్చారు ఇప్పట్లో మళ్ళీ ఢిల్లీ వెళ్ళే ఆలోచనలేదని ఆయన అన్నారు

ఖమ్మంలో గిరిజన సంక్షేమ కేంద్రాలు

ఖమ్మం, సెప్టెంబర్ 18

ఖమ్మంలో ఒక జిల్లాయువజన కేంద్రం జూర్గుంపాడుతదితరాలలో గిరిజనసంక్షేమ కేంద్రాలు ఈ యేడాదిలో ఏర్పాటు చేస్తారు

రెండు నెలలుగా బాలిక జాడతెలియని స్థితి

సికింద్రాబాద్ సెప్టెంబర్ 18

సికింద్రాబాద్‌లో రెడ్ హిల్స్ సొసైటీవనమీ పాన ఇంటిముందు ఆడుకుంటున్న శాంతకుమారి అనే బాలుగేళ్ళ బాలిక గత జూలై 18వ తేదీన జాడ తెలియకుండాపోయినది.

తన కూతురును క్షేమంగా తన వద్దకు దక్కించాలని దేవుని ప్రార్థించడానికి ఆలయానికి పోతున్న ఆ బిడ్డ తల్లి, తన కూతురును ఎవరో అపహరించుకుపోయారనే దృఢంగా నమ్ముతున్నది

బాలిక జాడతెలియడం లేదని ఆ మె గోపాలపురం పోలీస్‌స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు బాలిక జాడ తెలియలేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ శాఖ

స్టేట్ ట్రేడింగ్ సర్కిల్: హైదరాబాదు

టెండర్ ప్రకటన నెం. 1/73

తేదీ: 10-9-78

దిగువ తెల్పిన రకాల జాగితమును సరఫరా చేయుటకు పేరుకు మరియు నేత్రపరీక్షా స్టాక్సులుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి కావలసినట్టి పేపరు క్వాంటిటీలు ప్రతి ఐటమున కెదురుగా పేర్కొనబడినవి

(i) తెల్లజాగితము

సైజు: 45 5 సెం మీ × 68 5 సెం మీ (18" × 28")

బరువు: 7.5 కిలోలు, రిమము 500 షీట్లు — 1200 రీములు

(ii) కలరు డుప్ పేపరు:-

సైజు: 45 5 సెం మీ × 68 5 సెం మీ (18" × 28")

బరువు: 7.5 కిలోలు రిమము 500 షీట్లు

పసుపురంగు	...	800 రీములు
పసుపురంగు	...	750 "
నీలిరంగు	...	250 "
పింక్‌కలర్	...	200 "

(iii) అజూర్ లైడ్ పేపరు:-

సైజు: 91 0 సెం.మీ × 58 5 సెం మీ (36" × 23")

బరువు: 22 4 కిలోలు రిమము 480 షీట్లు — 25 రీములు

(iv) ఎం. జి రిబ్బుడ్ క్రాఫ్ట్ పేపరు:-

సైజు: 91 0 సెం మీ × 117 0 సెం మీ (36" × 46")

బరువు: 45 కిలోలు రిమము 480 షీట్లు — 25 రీములు

2 పై పరతులు మరియు నిబంధనలు కన్సర్వేటరు ఆఫ్ పాపర్స్ స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాదు వారి కార్యాలయము నుండి 27-9-1978 వ తేదీ పనిదినపు కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

3 సీలువేయబడిన టెండర్లు కన్సర్వేటరీ ఆఫ్ పాపర్స్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ హైదరాబాదు వారి కార్యాలయములో 28-9-1978 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు స్వీకరించ బడును మరియు అదేరోజున సాయంత్రం 4-00 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరవబడును

సం/-ఎం. ముంతాజ్ అలి

కన్సర్వేటరు ఆఫ్ పాపర్స్ స్టేట్ ట్రేడింగ్ సర్కిల్,
హైదరాబాద్-500004

DIPR-T-725

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరీ డెవలప్‌మెంట్ శాఖ

టెండరు ప్రకటన నెం. 18/73-74

దిగువ తెల్పిన పశువులకు పి డబ్ల్యు డి లో రిజిస్టరైన కంట్రాక్టరు మరియు 10-7-67 తేదీగల జి ఓ ఎం ఎస్ నెం 1011 పి డబ్ల్యు డి వారు మంజూరు చేసిన నిబంధనలకు లోబడి రిజిస్టరు చేసిన ముఖ్య పట్టణం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డైరీ డెవలప్‌మెంట్ శాఖ లాలాపేటరోడ్డు, లాలాగూడా, హైదరాబాద్-40 వారికి సీలు చేయబడిన టెండరు కోరబడుచున్నది

క్ర సం	పని పేరు	టెండరు నమూనా నెం	టెండరు విలువ	కాంట్రాక్టు వ్యవధి	కాంట్రాక్టు పద్ధతి	టెండరు ఫారం అమ్మే రోజు	సీల్డ్ టెండర్లు అందే చివరి తేదీ	టెండరు తెరవబడే తేదీ	టెండరు తెరవబడే రోజు
1	2	3	4	5	6	7	8	9	10
1	హైదరాబాద్‌లో సెంట్రల్ డైరీలో బయ్యాపొడులు సెమినల్ పెన మిల్క్ పౌడరు పోర్టు నిర్మించుటకు గ్రౌండ్ ఫ్లోర్ పై మొదటి ఫ్లోర్ మాత్రమే.	1 10 లక్షలు	2 800/-	ఎన్ పేస్	(iii) సవరణతో మరియు తిరస్కరణ హక్కుతో	8 నెలలు	17-10-78 మధ్యాహ్నం 2-00 గంటలకు	17-10-78 మధ్యాహ్నం 2-00 గంటలకు	17-10-78 మధ్యాహ్నం 3-30 గంటలకు

2 టెండరు పత్రాలను సంబంధిత సర్టిఫికేట్ తదితరాలతో సహా నిబంధనలకు లోబడి రిజిస్టరైన రిజిస్టేషన్ సర్టిఫికేట్ తోపాటు పంపవలసి వుంటుంది. టెండరు పత్రాలు సరఫరా చేయబడినవారు కార్యాలయ పనివేళల్లో 20-9-78 తేదీనుండి 11-10-78వ తేదీవరకు పనిదినాలు ఎలాగూ కార్యాలయపు వేళల్లో పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు 8-10-78వ తేదీ వరకు పోస్టుద్వారా పంపబడును అయితే దీనికి పోస్టేజీకు పోస్టల్ స్టాంపులు జోడించగా అదనంగా రు 8/- లు చెల్లించవలెను పోస్టుద్వారా పంపబడిన షెడ్యూళ్ళు డెలివరీకి సంబంధించి ఏ అంశానికి అయినప్పటికీ బాధ్యత వహించదు

3 పై తెల్పిన టెండరు షెడ్యూళ్ళు జరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డైరీ డెవలప్‌మెంట్ శాఖ హైదరాబాదు-500040 వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అంతర్భాగ పంపాలి

4 III అదర్ రిమిటెన్సెస్ ఎగైనస్ట్ అప్ డాక్యుమెంట్స్ లోను బాపను ఇవ్వబడదు

టెండరు షెడ్యూళ్ళు జరీదు చేసినవారు లోపల తెల్పిన పత్రాలను టెండరు షెడ్యూళ్ళతో పాటు జతపర్చాలి లేదా టెండరు అంగీకరింపబడదు

5 పై తెల్పిన టెండరు పేపరు క్వాంటిటీలు, పార్ II అడ్వాన్స్ టాట్ బేరింగ్ ఇంటరు ఆఫర్ డిపాజిట్స్ అప్ టు టి అప్ డ్యూరేషన్ అండ్ అడిషనల్ డిపాజిట్స్ సివిల్ డిపాజిట్స్, రిటర్న్ డిపాజిట్స్ ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ అప్ టు టెండర్ అప్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డైరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హైదరాబాదు-500040 వారి పేర్కొన్నారు...

6 ఎటువంటి కారణం చూపకుండా ఎవరి టెండరూ లేదా అన్ని టెండర్లు తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డైరీ డెవలప్‌మెంట్ శాఖవారికి హక్కుగలదు

6 టెండరును డిపార్ట్‌మెంట్ వారికి సరఫరా చేయబడిన నిర్ణీత పాత్రలో మాత్రమే సీలు కవరులో అందజేయాలి కవరుపై టెండరు అని పేర్కొనాలి

7 టెండరును స్వీకరించే రోజు అసాధారణ సెలవుదినమైతే టెండర్లు మరుసటి రోజున మధ్యాహ్నం 2-00 గంటలవరకు స్వీకరింపబడును మరియు అవి అదే రోజున 2-30 గంటలకు తెరవబడును

(కె రామకృష్ణారావు)

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
డైరీ డెవలప్‌మెంట్ శాఖ
లాలాపేట హైదరాబాదు-500040-ఆం ప్ర

DIPR-T-737

రవాణ్
రోజూ ఉదయం 10-30 గంటలకు
"తలవంచనివీరుడు"

4వ సంయుక్త వారం
అమియాస్
అభిమాన్
ఉన్నమన కలరీ
అమితాబ్‌బచన్, జయాబాదురి.
జమ్రుద్ సంగీత్ 70ఎంఎం
రోజూ 3-30, 6-30, 9-30.

20వ సంయుక్త వారం
పుట్టిల్లు మెట్టినిల్లు
విజయలక్ష్మి-అమీర్‌పేట
రోజూ: 2-30, 6-00, 9-30 గం.

నేడే చూడండి
దీపి ఇంటర్ నేషనల్
"దేశోద్ధారకులు"
డా. ఎన్ టి రామారావు జయలక్ష్మి.
నాగేశ్వరావు
బాలాజీ-ముషీరాబాద్
రోజూ: 2-30, 6-00, 9-30 గం

16వ సంయుక్త వారం
ప్రభుత్వ అవార్డు
పుట్టెడు మరిబాధ
దీపక్ అంజలి
రోజూ: 2-15 6-00 9-30
వెంకటలక్ష్మి అమ్మ

38వ సంయుక్త వారం
అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
శారద
డా. గోపీచంద్ శారద. జయంతి
రామేశ్వర్-మిర్యాలగూడ
రోజూ: 2-30, 6-00, 9-30 గం.

నేడు 181వ రోజు
రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30
మూవీ
శ్రీనివాస-ఉప్పల్
శ్రీకృష్ణ-సూర్యకాంత
నాగార్జున-మిర్యాలగూడ

6వ సంయుక్త వారం
మమత
ప్రభాత్ రాజేశ్వరి
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజూ 2-45, 6-30, 9-30
రామా పిక్చర్ప్యాలస్ ప్రభాత్
వరంగల్ విజయవాడ అమ్మ

17వ సంయుక్త వారం
ఎమ్ఎల్ఎ అద్భుతాభినయ
నేరము శిక్ష
రోజూ 2-30 6-00 9-30
అమర్-(దిల్‌సుఖ్‌నగర్)

34వ సంయుక్త వారం
సురేష్ మూవీస్
జీవనతరంగాలు
రోజూ 2-00 6-00 9-30
నూర్ మహల్-(అంబర్‌పేట)
శ్రీనివాసా ఆనంది హర్షా
జనగాం సిరిపురం నాగర్ కర్నూల్ తర్లాడ
రామా-లక్ష్మీ

వరంగల్ జిల్లా కలెక్టర్
సక్సైట్లకు ప్రోత్సాహం
ఇస్తున్నట్టు అర్పణ
రాష్ట్రపతికి జిల్లా శాసన సభ్యుల మెమొరాండం
హైదరాబాద్ సెప్టెంబర్ 18
వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ కె మాధవ రావు సక్సైట్లకు ఉద్యమ బ్యాంకు తోడ్పడు తున్నారని ఆరోపిస్తూ విధానసభ సభ్యుడు శ్రీ దర్మారెడ్డి నాయకత్వంలో వరంగల్ జిల్లా శాసన సభ్యులు, ఇతర ప్రముఖులు రాష్ట్రపతి దృష్టికి నిన్న సాయంత్రం రాష్ట్రపతి వి. వి. గిరికి కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.
మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, శాసన సభ్యులు శ్రీయుతులు జి జనార్దన రెడ్డి, సంతోష్ దేశపాండే, పి రామలింగం, మాజీ శాసన సభ్యుడు బి నారాయణ రావు తదితరులు సమక్షంలో అధ్యక్షులు శ్రీ ఎన్ నారాయణ వరంగల్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పి విఠల్‌రావు జిల్లా మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ శివాసారెడ్డి చైర్మన్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు శ్రీ వాగ్నిశ్వరయ్య, వివిధ సంఘాల కార్యకర్తలు శ్రీ కె విఠల్‌రావు ఈ మెమొరాండం పై సంతకాలు చేశారు.

నేడు రైల్వే సిబ్బంది
మెమొరాండం రాష్ట్రపతి
గిరికి సమర్పణ
సికింద్రాబాద్ సెప్టెంబర్ 18
అఖిలభారత రైల్వేస్ట్రైక్ సమాఖ్యకు చెందిన అఖిలభారత రైల్వే మినిస్టీరియల్ సిబ్బంది సంఘం రైల్వే ఇమ్ప్లాయీస్ కర్మచారుల సంఘం అధ్యక్షుడు పాలెం బుచ్చయ్య శ్రీ రంగదాసా ప్రసాద్ ఈ నెల 19న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుండి సికింద్రాబాద్ వస్తున్నారు.
ఉదయం 9 గంటలకు శ్రీరంగదాసా ప్రసాద్ నాయకత్వంలో పాతికమంది కార్మిక రాష్ట్రపతి గిరిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పిస్తారు. ఆదే రోజు సాయంత్రం 4 గంటకు శ్రీ రంగదాసా ప్రసాద్ రైల్వే ప్రధాన కార్యాలయ వద్ద ఉద్యోగుల సభలో పాల్గొనేరు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్ బి గిరి అధ్యక్షత వహిస్తారు.

విద్యుచ్ఛక్తి వాడకం పై
మెట్‌పల్లిలో ప్రదర్శన
మెట్‌పల్లి, సెప్టెంబర్ 18
విద్యుచ్ఛక్తి వినియోగం పై మెట్‌పల్లిలో ఇటీవల ఒక ప్రదర్శనను ఏర్పాటుచేసారు. శ్రీ కాశీనాథ విశ్వేశ్వరయ్య హరిజన మిత్ర, సాంఘిక మ్యూజియానికి దిగువన శ్రీ ఎ ముత్యాల కృష్ణ దీనిని ఏర్పాటుచేసారు. ఇ ఆర్ ఆర్ తదితరులు సంయుక్త మేనేజింగ్ విద్యుత్ సంస్థలవారు పాల్గొని సి ఎ మా ప్రదర్శనను ఏర్పాటు చేసారు.

మహబూబ్‌నగర్ జిల్లా
తాలూకా స్థానాలలో
అధికారుల అవినీతి
రాష్ట్రపతికి నిర్మాణాత్మక
కార్యకర్తల సంఘం మెమొరాండం
ఆంధ్రభూమి ప్రతినిధి
మహబూబ్‌నగర్ సెప్టెంబరు 18
జిల్లా తాలూకా స్థానాలలో ప్రభుత్వ కార్యాలయాలలో పెచ్చు పెరిగి పోతున్న అవినీతులను నిరసనగా అక్టోబరు 2 నుండి మూడు రోజులపాటు సత్యాగ్రహం జరపాలని నిర్మాణాత్మక కార్యకర్తల సంఘం నిర్ణయించింది.
హరిజనులకు గిరిజనులకు భూపంపిణీ లేని పేదలకు భూములను కేటాయించడం మహబూబ్‌నగర్ జిల్లా తాలూకా స్థాయిలలో పెచ్చు పెరుగుతున్న అవినీతిని గురించి సంఘం అధ్యక్షుడు శ్రీ పి హనుమంతరావు ఉపాధ్యక్షుడు శ్రీ రామదేవరెడ్డి సభ్యులతో పాతికమంది రాష్ట్రపతిగిరిని నిన్న కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

మినుము, పెసలు
టోకు వ్యాపారస్తులపై
50 శాతం లెవీ
మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
బొంబాయి సెప్టెంబరు 18 (పిటిఐ)
వరకులను మరియు పెసరపప్పు మినపప్పు సేకరించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
మినుములు పెసలు 10 క్వింటాళ్లకు అంతకు పైగా నిల్వచేసే వరకులు దాసిలోని లేదా కాంటా ప్రభుత్వానికి లెవీరూపంలో అప్పగించవలసిగా ఆమ్మాయని మహారాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రభుత్వం ఆదేశించింది.
ఇ.కా అమ్మవలసిన వీళ్లు లేదా పంపిణీకు పాలు పోవ్ ఎం పి కార్డులు లేని మీ స్వంత ఫోటో గ్రాఫ్ ఉచితంగా పొందండి.
అ.తర్జాతీయ మరియు శ గిప్ట్ షాపులో నాణ్యత రెడీపాకుంలో లభ్యమగును.
GUDDI STUDIO sound and music PHONE 33305
AIR COOLED TECHNICOLOUR PHOTO STUDIO
OPP: LADY HYDRI CLUB BASHIRBAGH HYDERABAD

బొంబాయిలోని గ్రామోఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజరు నుండి ప్రశంసా ఉత్తరమిదుగో!

THE GRAMOPHONE COMPANY OF INDIA LIMITED
POST BOX 1880 - BOMBAY 400 001
UNIVERSAL INSURANCE BUILDING
SIR P. MEHTA ROAD - BOMBAY 400 001
TELEPHONES: 252277 - TELEGRAMS: EMITRON, BOMBAY - TELEX: 011 3098

W/SBL.12 September 8, 1973

Mr. Ramzan Ali,
Guddi Studio,
HYDERABAD.

My dear Ramzan Ali,

I wish to first of all compliment you on the praiseworthy efforts you are making to establish the name of Guddi Studio in the field of records and music in Hyderabad. I have received your last 2 letters enclosing some excellent photographs of your shop as well as top film world personality's visit to your shop. I have also taken the opportunity of showing these photographs to our Head Office personal who have fully appreciated the efforts being put by you.

I have no doubt that your constant efforts are going to contribute in a big way towards achieving higher and higher sales for HMV products in Hyderabad.

My only regret is the fact that I was unable to attend this spectacular function you had organised. Please be sure I will take the first opportunity of visiting Hyderabad and meeting you for discussing your planned future growth in our music business.

With kindest regards,

Yours sincerely,
(N. T. BALAJI)

EMI
A member of the EMI Group of Companies
Registered Office: 8, Old Court House Street, Calcutta-1
Head Office: 30 Jessore Road Dum Dum - Calcutta-28
Factories at: HAORAH, DELHI, BARANI KANPUR

ఉచితం

ఫిల్మ్ ఇచ్చి హెచ్ ఎం వి బిల్ పి ఎంపిక పతి కొనుగోలుపై ఒక ఫిల్మ్ కపాడియా మరియు రంగుకాపూర్‌లో ఒక ఒకటిలో కలరీ ఫోటో గ్రాఫ్ ఉచితంగా ఇవ్వబడుతుంది.
ఇ.కా అమ్మవలసిన ఫిల్మ్‌లు లేదా పంపిణీకు పాలు పోవ్ ఎం పి కార్డులు లేని మీ స్వంత ఫోటో గ్రాఫ్ ఉచితంగా పొందండి.
అ.తర్జాతీయ మరియు శ గిప్ట్ షాపులో నాణ్యత రెడీపాకుంలో లభ్యమగును.

ఇది వరకు ఎన్నడూ లేనంత
త్రిఫలనము
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది
సబ్బు కంటె రెట్టింపు బాగుగా పని చేస్తుంది మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లలో సగము శ్రమతో
new det detergent washing cake
డెట్ బిళ్ల

మీ కోసం ఆకాశవాణి

గురువారం
20-9-1973

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 వందేమాతరం 6-04 మంగళ ధ్వని, సుప్రభాతం 6-10 భక్తి రంజని 6-40 భూ పేమేతావళ 6-45 భక్తిగీతాలు 6-50 పాడి పంట 7-04 వార్తలు 7-15 సంస్కృతి పరిచయం 7-30 అద్య సంగీతం 7-40 జాతీయ వార్తలు 7-45 సంగీత కచేరి 8-00 విజయ వాణి 8-15 రేడియో 8-20 అన్నప్రసాదం 9-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 11-45 ఉప్పల్ పాఠశాల 12-05 గానసుధ 12-20 హిందీ పాఠము 12-40 అంతరంగ 1-00 కవితలు 1-30 ఆర్థిక శాస్త్రం 1-59 వాతావరణసూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 5-30 ఎన్ వి ప్రసన్నకుమార్ వయోలిన్ 5-55 సుగమ సంగీతం 6-00 పాఠశాల బాలబాలలు 6-15 పాఠశాల బాలలు (ఉర్దూ) హైదరాబాదీ, కడవలు మోసిన 6-25 ప్రసార విశేషాలు 6-30 గ్రామజీవితం 6-55 పేద్దక్కమాదారం 7-00 మాట మేరకు 7-15 ఇలాలాలి 7-45 ఏ కసీమ 8-00 అలనాటి పాటలు 8-15 సంగీతం 8-30 పేరిణి ప్రదర్శనలు తుంగ విద్యాలయం తన కార్యక్రమం అయ పద్మ మోహనా గోష్ 8-45 జానపదగేయాలు 9-15 ఎ కె సి పట్టాభి కా నెట్ 9-30 రసమంజరి (విజయవాడ నుండి రిలే) 10-00 ఆర్ కె శ్రీనివాస్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6-30 వందేమాతరం మంగళధ్వని 6-40 ఈశ్వరులు 6-50 యువవాణి 7-05 కార్యక్రమాలు 7-20 పరంగల్ (ఉర్దూ) 7-30 ఫిల్మ్‌గానే 7-40 యూనివర్శిటీ కళ్ళా కాలేయ 8-10 ఏ కసీమ 9-00 ఎన్ కె పద్మిని: గానం 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

సా 1-45 హిందీ సంగీత 2-00 ఫిల్మ్‌గానే 2-30 ఉర్దూ తర పాఠశాలకు (ఉర్దూ 2-50 సుగమ సంగీత 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా 5-30 కర్ణాటక సంగీతం 5-45 ఏ కసీమ 6-40 ఫిల్మ్‌గానే 7-02 కార్యక్రమాలు 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 నగరంలో వ్యాయామ శాలలు రూపకం 7-30 ఏ కసీమ 7-50 వార్తాలాపం 8-02 కార్యక్రమ వివరణ 8-05 కవితలు 8-25 రాగవిద్య 9-00 వి రంగారావు 9-10 అబుల్ తమీమ్ ఆఫ్ హుసేన్ గాత్ర 9-45 నెరంగ ఇద్దాలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

కొన్ని గంటలు నీటి
సరఫరా ఆపినందున
హోటళ్లకు నష్టం
నల్గొండ సెప్టెంబర్ 18 (ఎస్ఎస్)
వాగార్జునసాగర్ ఆయకట్టులోని హోటళ్లకు నీరు సరఫరా లేయడంలో వారానికి 66 గంటల పొప్పున నీళ్లు కలవేసే పద్ధతిని అవలంబిస్తున్నందున కడగొట్టు హోటళ్లకు నష్టం సంభవిస్తున్నదని ఆ పద్ధతిని మానివేయాలని మిర్యాలగూడెం నుండి వచ్చిన శ్రీ సి సీతారామరెడ్డి ఒక ప్రకటనలో అధికారులను కోరారు.

ఒకే కాన్పులో
ఆరుగురు పిల్లలు
చెన్నై సెప్టెంబర్ 18 (యు కె ఐ)
కోలారుకు సమీపంలోని ఈ పటణంలో ఒక తమిళ కుటుంబానికి భార్యకు ఒకే కాన్పులో ఆరుగురు పిల్లలు కలిగారు. ఈ పిల్లలలో నలుగురు బాలురు ఇద్దరు బాలికలు అంతా క్షేమంగా ఉన్నారు. ఆమెకు ఇది పంకు సంవత్సరాల కొడుకు ఒకడు ఉన్నాడు.

ఆగ్నేయ రైల్వే
జనరల్ మేనేజర్
కలకత్తా సెప్టెంబర్ 19
ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్‌గా శ్రీ జి ఎస్ ఎ. నల్లూరి గత శనివారం పదవీ బాధ్యతలు ఉదిగి స్వీకరించారు. శ్రీ నల్లూరి కొంతకాలం సెలవులో వెళారు.

ఆదివారం 23.9.73 ఉదయం 10.00 గంటలకు సంగారెడ్డిలో బహిరంగ వేలం
ఆఖరు వేలం
రెండంతస్తుల ఇంటి నెం. 5-224/2 పెద్ద భాగం గాండ్ హోటల్‌కు నెలకు రు 240/- కి అద్దెకు ఇవ్వబడుంది అటార్నీ మెంట్ ద్వారా స్వాధీనం గలదు ఒక షాపు స్వాధీనంతో నెలకు రు 125 అద్దె రసున్నది
ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్
(రిజిస్టర్డ్)
న్యూ ప్యారడైజ్ లాడ్జిలోపల, మోజ్ జాహీ మార్కెట్ హైదరాబాద్
ఫోన్: 61541
(Khan & Sons)

ఓల్డ్ టేవర్న్ విస్కీ
ఏ సంధ్యా సమయమునైనను
ఒక క్రొత్త సంవత్సర దినమునా
మార్చును.
స్నేహితులు ఒక్కచోట చేరిన వెంటనే మంచు ముక్కల శబ్దము విస్కీ గ్లాసులో పడుతున్న నాజూకైన శబ్దము సంగీతము వలె వినబడును. కొంత సేపటికి స్నేహితుల కేళింతలు, నవ్వులు మీరు వింటారు. ఓల్డ్ టేవర్న్ నలన పొందు సర్వదా, ఉద్రేకములలో డిశంబరు 31వ తేది చాల దూరములో వుండన్న విషయము మీరు మరచి పోతారు.
SHAW WALLACE

Haywards OLD TAVERN Whisky
ఓల్డ్ టేవర్న్
ఒక గొప్ప సరదాయైన కలియక కై

ఎండుగ సీజనుల
అద్భుత రకాలు
ప్రముఖ మిల్లుల
సూటింగులు మరియు షర్టింగులు

గ్వాలియర్	•	డి సి ఎం
మెడెల్లా	•	రేమాండ్
దినేష్	•	డిగ్జమ్

సరసమైన ధరలకు

TEREX Shopping Centre
అమీర్ రోడ్ హైదరాబాదు
ఫోను 56092

(A.)

తల నొప్పా?
బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది

జలుబులు మరియు ఫ్లూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కంఠరాట్టు నొప్పులకు మరియు వంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

అనాసిన్
భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd User of TM Geoffrey Manners & Co Ltd.

The Key to Good Living & High Fashion Wear..



భారత-పాక్ ఒప్పందం ఆదర్శప్రాయమని వాల్డెమ్ ప్రశంస

సమితిలో బంగ్లాదేశ్ సంపూర్ణసభ్యత్వానికి దోహదం చేయగలదని ఆశాభావం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భారత ఉపఖండంలో ఇటీవలి పరిణామాలు "నిర్మాణాత్మకమైనవి". సమితి పదవీ కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డెమ్ అభిప్రాయపడినట్లు సమితిలో బంగ్లాదేశ్ సంపూర్ణ సభ్యత్వానికి అవి దోహదం చేయగలవని ఆశాభావం వ్యక్తపరిచారు.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సర్వసభ్య సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు మామూలుగా పత్రికా విలేకరుల సమావేశంలో డాక్టర్ వాల్డెమ్ విస్తృత మాట్లాడుతూ వివరంగా చెప్పారు. పశ్చిమాసియా భారత ఉపఖండం దక్షిణాఫ్రికా, అంతర్జాతీయ పరిణామాలు ఇతర పదవీ సమస్యలపై విలేకరుల ప్రశ్నలకు అయన సమాధానాలు చెప్పారు.

ఉపఖండానికి సంబంధించి ఢిల్లీ ఒప్పందం చరిత్రాత్మకమైనదనీ, దాని పదవీదిన రాజనీతిజ్ఞత ఉపఖండంలో శాంతి, సామరస్యాలకు కృషిచేసేవారందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. బంగ్లాదేశ్ పాకిస్తానీయుల మార్పిడి అత్యంత వ్యయప్రయాసతమైన వ్యవహారమనీ ఉపఖండ దేశాల సహాయం, అవసరమనీ అంతర్జాతీయ సహాయాన్ని సమన్వయ పరచడానికి అవసరమైనచర్యలు తీసుకున్నామని పదవీ కార్యదర్శి చెప్పారు.

మానవులు సమస్యల పరిష్కారంలో నిర్మాణాత్మకమైన పరిణామాలు బంగ్లాదేశ్ గురించి సమితిలో బంగ్లాదేశ్ చేరికకు దారితీయగలవని తాను ఆశిస్తున్నట్లు డాక్టర్ వాల్డెమ్ చెప్పారు.

చీనా పాస్పోర్టులు ఇటీవల ఎరిపిన అంశం పరిశీలన పట్ల అయన విచారం వ్యక్తపరిచారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారంలో పురోగతి లేనందు తొలగి దక్షిణాఫ్రికా జాతి అయ్యాలను పాటించి దక్షిణాఫ్రికా అయన తప్పుపట్టారు.

'మొబిల్ పెట్రోలియం' నౌకపై అగ్నిప్రమాదాలు

అనుమానపై భారతీయ సిబ్బంది బదిలాయింపు

లండన్, సెప్టెంబర్ 18 రాయిటర్

"మొబిల్ పెట్రోలియం" నౌకపై విడి తమవ ప్రయాణంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్న పలితంగా నౌక సిబ్బందిలో 31 మంది భారతీయ సిబ్బందిని తొలగించి వారిస్థానే కొత్తగా 31 మంది భారతీయులను నియమించినట్లు తెలిసింది. ఉత్పత్తి కారి ఒకరు తెలియజేసారు.

అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో అర్థం కావడం లేదనీ దర్యాప్తు కొనసాగించడం కోసం ఇప్పుడున్న భారం దగ్గనీ తొలగించి కొత్త వారిని నియమించడం అవసరమైందనీ అయన చెప్పారు.

జ్యోతిషం, మంత్ర శాస్త్రం

ద్వారా రోగము సరిచేయుదును మీ భవిష్యత్తు జ్యోతిష ద్వారా సరిగా తప్పు జరుగును భార్యా భర్తలు కష్టాలు తొలగిపోవుటకు పేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు బాధక సర్వ సమస్యలు పరిష్కారం పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు ఉ॥8-00 నుండి 12-00 సా॥ 4-00 నుండి 8-00 గం॥ వరకు సంప్రదించండి

ఆర్. శ కివాలా
బాంబే రిలేస్టేషన్ వద్ద హైదరాబాద్
ఫోన్ 63497

(Khan & Sons)

ఖమ్మంలో మోటారు డ్రైవర్ల పిల్లలకు వర్క్‌షాప్

ఖమ్మం, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

ఐదు వేల రూపాయల ఇత్తుతో మోటారు డ్రైవర్ పిల్లల నిమిత్తం ఇందిరా నగర్ కాలనీలో మోటారు వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయనున్నట్లు యూనియన్ సర్వీసుల డైరెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి మొన్న ఇక్కడ చెప్పారు.

నేడే చూడండి
హరికృష్ణా పిక్చర్స్ వారి
వారసురాలు
ఎన్ వి రంగారావు రామకృష్ణ నాగేష్
విజయనిర్మల
సాగర్ రహత్
2-30 6-00. 9-30
డ్రీమ్‌లాండ్ అప్సర
రీగల్
3-00 6-30 9-45
రాజరాజేశ్వరి కరీంనగర్
రమేష్ నిజామాబాద్
—శ్రీ భారతి పబ్లిసిటీ

21-9-73 శుక్రవారం
గొప్ప విడుదల
ఈశ్వరీ ఆర్ట్ ఇంటర్నేషనల్స్
'ప్యాసి నది'

పి కమ, రాజీగాంధీ గుల్షన్ అరోరా
సీమాకపూర్ హెలెన్ సహీన
దిల్‌షాద్ మీరా
ఎయిర్‌కూల్డ్ (ఎయిర్‌కూల్డ్)
అంజలి-సికిందరాబాద్
4 ఆటలు. 12-30 3-30 6-30 9-30
ముందుగా మీ సీటు రిజర్వు చేసుకోండి.

7వ సంయుక్త వారం

రోజూ 2-15, 6-30. 9-30
సంగం మినర్వా

నేడే చూడండి
రాజశ్రీ పిక్చర్స్ సమర్పించు
యస్. జి. ఆర్. పిక్చర్స్ వారి
లోకం చుట్టిన వీరుడు
ఎం జి రామచంద్రన్ చంద్రకళ ముత్తులత, నాగేష్
లత వెంకటేశ
ప్యారడైజ్
రోజూ 2-30 6-15 9-30

22వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు. 2-45 6-15 9-30
ఆంధ్రా పిక్చర్స్
భక్త తుకారాం
శాంతి సెలెక్ట్
ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్ ఎయిర్‌కూల్డ్
అశోక్ మహబూబ్‌నగర్
—లక్ష్మీ పబ్లిసిటీ

14వ సంయుక్త వారం
దేవుడు చేసిన మనుషులు
బసంత్ చిత్రాణి
రోజూ 3 ఆటలు 2-30 6.00 9-30
నరోజీ వరంగల్ రామప్పమహాల్ ఖమ్మం
అశోక్ భాస్కర్
నిజామాబాద్ మహబూబ్‌నగర్

6వ సంయుక్త వారం
శ్రీసారథి టి.పి.ఆర్. కంబైన్స్
మైనరుబాబు
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు
మాటలు: ఆచార్య అత్రేయ, భమిడిపాటి
సంగీతం: టి.చలపతిరావు
పవయాన



సుదర్శన్ కమల్ అలంకార్
రోజూ 2-30, 6-00 9-30 రోజూ 2-30 6-15 9-30
దుర్గ-వరంగల్
అడ్వాన్స్ బుకింగ్ సుదర్శన్ ఉ 11-00 నుండి 1-00గంట సా॥ 4-00 నుండి 6-00 గంటల వరకు
ఇతర థియేటర్లలో ఆటలవేళలో

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు జన్మదిన స్వర్ణోత్సవ సందర్భంగా "వెంకటేశ", "శ్యామ్" "రాజేశ్వర్"లలో
రేపు 5 ఆటలు: ఉ: 8 45, 11.30, 2.30, 6.15, 9-30

"వెంకటేశ"లో 21వ తేదీ శుక్రవారం నుండి 28వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు ఉ. 11-30, 2-30, 6-15 9-30
"శ్యామ్" "రాజేశ్వర్"లలో శుక్రవారం 21వ తేదీనుండి ఆదివారం 28వ తేదీ వరకు రోజూ 4 ఆటలు ఉ॥ 11-30, 2.30, 6 15, 9.30

అక్కినేని నాగేశ్వరరావు నటించిన
చిత్రకళ్పన వారి
అందాలరాముడు
ఈస్ట్‌మన్‌కలర్

రచన: ముళ్ళపూడి వెంకటరమణ
సంగీతం: కె. విశ్వనాథన్
కెమెరా: వి.ఎస్. ఆర్. స్వామి
నిర్మాత: ఎన్. సంజీవి
దర్శకుడు: బాపు
లక్ష్మీ పిలింస్

వెంకటేశ-ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్ శ్యామ్-ఖైరతాబాద్ హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్
నవీన్-వరంగల్ అంబే-ఖమ్మం రమేష్-నిజామాబాద్

అడ్వాన్స్ బుకింగ్ — "వెంకటేశ"లో రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు మరల సా॥ 5 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు — "శ్యామ్" "రాజేశ్వర్"లో రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు మరల సా॥ 5 గంటల నుండి 7 గంటలవరకు పైతరగతులకు కలదు

గమనిక: పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు జన్మదిన స్వర్ణోత్సవ సందర్భంగా నేడు రాత్రి 9-30 గంటలకు "అందాల రాముడు" చిత్రంపై ఆకాశవాణి వివిధభారతిలో ప్రత్యేక కార్యక్రమము కలదు

పెరిగే వయస్సుకు ప్రియ మిత్రము-ఇన్‌క్రిమిన్!

ఉప్పొంగే జీవితం. పెల్లుబికే శక్తి, సంపూర్ణమైన ఆరోగ్యం! పెరిగే వయస్సులో మీ పిల్లలకు ఇన్‌క్రిమిన్ టానిక్ ఇవ్వండి. ఇన్‌క్రిమిన్ సిరప్‌లో ఉపయోగకరమైన విటమిన్లు, ఐరన్ మరియు అవసరమైన అమినో ఏసిడ్-పెరిగే వయస్సులో ముఖ్యమైనవి అన్నీ వున్నాయి.

ఇన్‌క్రిమిన్*
ఇన్‌క్రిమిన్ టానిక్-పెరిగే పిల్లలకు వరప్రసాదం!

(*క్రిమిన్ అన్న పేరు Lederle వారి ట్రేడ్ మార్కు. లెడర్లే అమెరికన్ సయానమిడ్ ఇండియా లిమిటెడ్ & అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు)

Printed by K. R. Pattabhiram B.A to the Proprietors of The Deccan Chronicle, Press 56, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher: K. R. Nandagopal L.M.L.E. Editor: Gora Sastry.